జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శుక్రవారం 30-1-2026 పేజీలు : 8

తాగునీటి సమస్య లేకుండా

## ముందస్తు చర్యలు తీసుకోవాలి

**అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**



**కరీంనగర్ బ్యూరో, జనవరి 29 ( ప్రజాజ్యోతి):** రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.కలెక్టర్ కార్యాలయం నుండి గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

మిగతా 4లో...

# ఆశావహుల మౌనం..



కరీంనగర్,జనవరి 29 : బల్దియాలో అడుగు పెట్టాలని తహతహతో నిన్నమొన్నటి వరకు హడావుడి చేసిన ఆశావహులు ధన రాజకీయాల మధ్య మౌనం దాల్చారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధమే అంటూ వార్డుల్లో ప్రచారం చేసుకొని యువత, సామాజిక వర్గాల పెద్దలకు దావత్‌లు ఇస్తూ మద్దతు కూడగట్టుకున్న ఆశావహులు ఎన్నికల ఖర్చులు చూసి వెనుకడుగు వేస్తున్నారు. స్వతంత్రంగా బరిలో దిగడానికి సైతం ముందుకు వచ్చిన వారే కాకుండా ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీలో ఇదే పరిస్థితి ఏర్పడింది. మున్సిపాలిటీల్లో బీఆర్‌ఎస్ తిరిగి పాలకపగ్గాలు చేజిక్కించుకోవాలని భావిస్తోంది. అధికారంలో ఉండడంతో ఈసారి రెండు మున్సిపాలిటీల్లో తమ ఉనికి చాటుకునే దిశగా కాంగ్రెస్ నాయకులు ప్రయత్నాలు ప్రారంభించారు. బీజేపీ అనూహ్యమైన మంచి ఫలితాలు వస్తాయని ఆశలు పెట్టుకుంది. ప్రధాన పార్టీలు సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి పెట్టినా ఆశావహులు వెనుకడుగు వేస్తుండడంతో సమస్యగా మారిందని ఆయా పార్టీల నేతలే చర్చించుకుంటున్నారు.

సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని

## అడ్డుకున్న పోలీసులు

- రోడ్డుపైనే కుటుంబంతో కలిసి బైఠాయింపు
- తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

6 లో..



# నో డ్యూ ఇవ్వం...

- నో డ్యూ పత్రాల కోసం అభ్యర్థుల తిప్పలు
- డబ్బులు తీసుకొని ఇస్తామని ఉదయం అంటే
- సమయం అయిపోయింది ఇప్పుడు ఇవ్వం అని సాయంత్రం
- అభ్యర్థులను ఇబ్బంది పెడుతున్న మున్సిపల్ సిబ్బంది

7 లో..



# భారతీయ జనతా పార్టీ లో చేరిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లపు లక్ష్మణ్



**వేములవాడ, జనవరి, 29:(ప్రజాజ్యోతి).**
వేములవాడ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో రాజకీయ మార్పులుచోటుచేసుకుంటున్నాయి. మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్,పల్లపు.లక్ష్మణ్,గురువారంభారతీయజనతాపార్టీలోచేరారు. పట్టణఅధ్యక్షులు,రాపల్లి.శ్రీధర్,ఆధ్వర్యంలోజరిగినఈకార్యక్రమం లోపార్టీ,బీజేపీజిల్లా,అధ్యక్షుడు,రెడ్డబోయిన.గోపి,ఆయనకు,కండువా కప్పి ఆహ్వానించారు.లక్ష్మణ్‌తో పాటు 6వ వార్డుకు చెందిన వానికసంపత్,మెరుగు.లక్ష్మణ్,గోల్గాం.గంగరాజు,చిలివేరిబాబు,జడల.నరసయ్యతదితరులుభాజపాతీర్థంపుచ్చుకున్నారు.సందర్భంగా నాయకులుమాట్లాడుతూ,పట్టణఅభివృద్ధి,ప్రజాసమస్యలపరిష్కారమేలక్ష్యంగాముందుకుసాగుతామన్నారు. ఈ కార్యక్రమంలోపార్టీజిల్లామాజీఅధ్యక్షుడుప్రతాప.రామకృష్ణ,జిల్లాప్రధానకార్యదర్శి,సిరికొండశ్రీనివాస్,ఉపాధ్యక్షులు.బండ.మల్లేశం,జిల్లాఎన్నికల,ఇన్‌చార్జి,లింగంపల్లి.శంకర్, బీజేపీ సీనియర్ నాయకులు,పల్లపు.అన్నపూర్ణ,కడారి. తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల సందర్భంగా పటిష్ట బందోబస్తు సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి 29 (ప్రజా జ్యోతి):**
సిరిసిల్ల పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల్లో నామినేషన్లు వేసే సందర్భంలో శాంతిభద్రతలకు విఘతం కలగకుండా ప్రతిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు సిరిసిల్ల పట్టణ డిఎస్పి నాగేంద్ర చారి తెలిపారు ప్రజలు గుంపులు గుంపులుగా ఉండవద్దని నామినేషన్ వేసే వాళ్ళు ముగ్గురు కంటే ఎక్కువ రావద్దని ఎలాంటి సంఘటన జరగకుండా పోలీస్ శాఖ వివిధ ఏర్పాటు చేసిందని 100 మీటర్ల లోపు ఎవరు రాకుండా బార్కెట్లు ఏర్పాటు చేశారమని అలాగే రోడ్డుపై వెళ్లే వాహనాలకు సరైన దారి ఇస్తూ ఇబ్బంది లేకుండా చేశామని తెలిపారు ఈ కార్యక్రమం లో పట్టణ సి ఐ కృష్ణ పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు స్థానిక ఎమ్మార్వో ని ఆహ్వానించిన మండేపల్లి సర్పంచ్



**తంగళ్ళపల్లి జనవరి 29(ప్రజాజ్యోతి):**
తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సారక్క జాతరకు రావాలని స్థానిక తంగళ్ళపల్లి ఎమ్మార్వో గారిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచి గాధగోని సాగర్ మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సారాలమ్మ జాతర మహోత్సవానికి వచ్చి అమ్మవార్ల ఆశీస్సులు తీసుకోవాలని కోరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండేపల్లి సర్పంచ్ గాధగోని సాగర్,ఫిషరీష్ చైర్మన్ చెన్నమనేని ప్రశాంత్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో నేటి నుండి టైప్ రైటింగ్ పరీక్షలు



**సిరిసిల్ల టౌన్ జనవరి 29 (ప్రజాజ్యోతి):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు రాష్ట్ర టెక్నికల్ బోర్డు ద్వారా నిర్వహించే టైప్ రైటింగ్ పరీక్షలు శుక్రవారం, శనివారం అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రభాకర్ చారి పర్యవేక్షణలో జరుగుతాయని ఆదర్శ టైప్ రైటింగ్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ మజీద్ గురువారం తెలిపారు. ఇంగ్లీష్, తెలుగు లోయర్, హయ్యర్ గ్రేడ్ లు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బ్యాచ్ ల వారీగా రెండు రోజులు జరుగుతాయన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్, స్కేల్, పెన్ను, ఒరిజినల్ ఆధార్ కార్డు వెంట తీసుకుని పరీక్ష కేంద్రానికి తమ బ్యాచ్ సమయం కన్నా గంట ముందు హాజరుకావాలని ప్రిన్సిపాల్ మజీద్ తెలిపారు.

# ఘనంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

## నియోజకవర్గ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్ ఆధ్వర్యంలో




**తంగళ్ళపల్లి జనవరి 29 (ప్రజాజ్యోతి):**
తంగళ్ళపల్లి మండలంలోని శ్రీ శ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ లో యువజన కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ అధ్యక్షులు చుక్క రాజశేఖర్ ఆధ్వర్యంలో సంగీతం శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంతోషిమాత ఆలయంలో పూజలు నిర్వహించి వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆసరి బాలరాజు,గంగాధర మహిపాల్,ఇందిరమ్మ కాలనీ మాజీ సర్పంచ్ బైరి రమేష్,మహేష్,యూత్ నాయకులు లింగారి అజయ్,అనూష్,చరణ్,షారుక్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు విలువను 'నోటు'తో తూచొద్దు

## కోటర్లకు, ప్రలోభాలకు లొంగితే ఐదేళ్ల బానిసత్వమే

## అభివృద్ధిని చూసి ఓటు వేయాలి

## డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్



**పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజాజ్యోతి), జనవరి 29:**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు తమ అమూల్యమైన ఓటు హక్కును మద్యానికి, మాంసానికి, డబ్బుకు తాకట్టు పెట్టవద్దని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ పిలుపునిచ్చారు. **ఈ సందర్భంగా డాక్టర్ నగేష్ మాట్లాడుతూ..** బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు కల్పించిన ఓటు హక్కు కేవలం కాగితం ముక్క కాదని, అది మన భవిష్యత్తును మార్చే శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. "ఒక కోటరు మందు, ఒక్క పూట మాంసం కోసం ఐదేళ్ల అభివృద్ధిని కుదువ పెట్టొద్దు. డబ్బు పంపిణీ చేసే నాయకులకు బుద్ధి చెప్పాల్సిన బాధ్యత ఓటరుపైనే ఉంది" అని ఆయన స్పష్టం చేశారు. ప్రలోభాలకు లోబడి ఓటు వేసే వారు తెలియకుండానే బానిసత్వంలోకి వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. **ప్రలోభపెట్టే వారు నాయకులే కాదు..**ఓటర్లను కొనుగోలు చేయాలని చూసే అభ్యర్థులు నిజమైన ప్రజాప్రతినిధులు కాలేరని, అట్టి వారు పశువులతో సమానమని ధ్వజమెత్తారు. "నిజాయితీగా గెలిచే నాయకుడే వార్డుల సమస్యలను పరిష్కరిస్తారు. గెలిచిన తర్వాత వడ్డీతో సహా వసూలు చేసే వారిని నమ్మితే మున్సిపాలిటీలు అభివృద్ధికి నోచుకోవు" అని వివరించారు. చుట్టమనో, పక్కమనో చూడకుండా, ప్రజా సేవపై అవగాహన ఉన్న నిబద్ధత గల నాయకులనే ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. **గౌరవాన్ని తాకట్టు పెట్టకండి:**ఓటర్లు తమ ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని, నాయకులు ఇచ్చే డబ్బులకు లొంగి కుటుంబ గౌరవాన్ని తాకట్టు పెట్టవద్దని కోరారు. అభ్యర్థులు కూడా నైతికతతో కూడిన రాజకీయాలు చేయాలని, మద్యం, డబ్బులు పంచకుండా గెలవాలని హితవు పలికారు. సామాజిక మార్పు కోసం ప్రతి ఓటరు విజ్ఞతతో ఆలోచించి అడుగు వేయాలని డాక్టర్ నగేష్ కోరారు.

# పిల్లల దత్తత ఉత్తర్వులు అందజేసిన కలెక్టర్



**కరీంనగర్ బ్యూరో, జనవరి 29( ప్రజాజ్యోతి):**
కరీంనగర్ బాలసదనంలో ఆశ్రయం పొందుతున్న ఏడు సంవత్సరాల బాలికను హైదరాబాద్ కు చెందిన పిల్లల్ని దంపతులు దత్తత తీసుకున్నారు. కరీంనగర్ అర్బన్ పరిధిలోని గోపాల్ పూర్ కు చెందిన పిల్లలు లేని దంపతులు వారి సమీప బంధువుల నుండి 13 సంవత్సరాల బాబును దత్తత తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా ఈ దత్తత కార్యక్రమం కలెక్టరేట్లో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. రక్త సంబంధీకుల నుండి దత్తత తీసుకోవాలనుకునే వారు, బాల సదనాల నుండి దత్తత కోరుకునేవారు జిల్లా పరిషత్ లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం సరస్వతి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి దుర్ధాన పర్వీన్, సిడబ్ల్యుసి మెంబర్లు కళింగ శేఖర్, విజయ్ కుమార్, ఎల్.పి.ఓ రాజు, మిషన్ వాత్సల్య సిబ్బంది తిరుపతి, సాధినేని రమేష్, కవిత, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడుకు పితృ వియోగం




**వేములవాడ,జనవరి, 29:(ప్రజాజ్యోతి ).**రాజన్న సిరిసిల్ల జిల్లా,వర్కింగ్ జర్నలిస్ట్, ఫెడరేషన్, అధ్యక్షులు, పెరుక. రవి, తండ్రి, గత కొద్ది కాలముగా అనారోగ్యంతో, బాధపడుచున్నారు. గురువారం రోజు మధ్యాహం, వేములవాడ పట్టణం, శ్రీనగర్ కాలనీ లో తన స్వగృహం లో మృతి చెందారు. పుర ప్రముఖులు, బంధవులు, ప్రగాఢ,నివాళులు,అర్పించారు .

## బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న భజన మండలి




**చొప్పదండి, జనవరి 29 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ శ్రీ వేంకటేశ్వర బ్రహ్మోత్సవాల కమిటీ ఆహ్వానం మేరకు చొప్పదండి పట్టణ హనుమాన్, సాయి భజనమండలి , సేవా సమితి బృందం చే హరినామ సంకీర్తనలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం అనంతరం ఆహ్వాన కమిటీ వారు భజనమండలి ప్రధాన సభ్యులు పిట్టల రఘు,దండె లింగన్న, లావణ్య, దూస రాము, లావణ్య దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దండె కొంరయ్య, మంచికట్ల మల్లేశం, సీపెల్లి రాజు,బత్తుల రవి, దూస లక్ష్మినర్సయ్య, కొక్కుల వెంకన్న, మహిళా సేవా సమితి సభ్యులుదూస శారధ, బ్రహ్మణపెల్లి లత,దండె జమున, గుర్రం అరుణ, దండె రమ, కొక్కుల వాణి, సిరిపురం భారతి,వెంగళ భారతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు "సంగీతం" పుట్టినరోజు వేడుకలు

**ఎల్లారెడ్డిపేట జనవరి 29( ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని



రాచర్ల గొల్లపల్లి బస్టాండ్ వద్ద గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ సేవ చేస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీత శ్రీనివాస్ 60వ పుట్టినరోజు సందర్భంగా గొల్లపల్లి బస్టాండ్లో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మరి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి ,మైనార్టీ సెల్ అధ్యక్షు ఎస్ కే సాహెబ్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ ,గుర్రపు రాములు ,గోగుర్ శ్రీనివాస్ రెడ్డి, కండక్టర్ లక్ష్మణ్ ,బాబయ్య, ముక్క శంకర్ ,నారాయణరెడ్డి సత్తిరెడ్డి దాసరి శ్రీనివాస్,పాల్గొన్నారు .

## పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**శంకరపట్నం, జనవరి 29 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు గ్రామంలో శ్రీ మత్స్య గిరింద్ర స్వామి దేవస్థానంలో జరుగుతున్న కళ్యాణ మహోత్సవానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్వామిని దర్శించుకున్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి వసతులు, టాయిలెట్లు సహా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ కోరం రాజిరెడ్డి, ఈవో సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## 20వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థిగా కుమ్మరి శంకర్ నామినేషన్ దాఖలు



**వేములవాడ, జనవరి, 29:(ప్రజాజ్యోతి):** వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో పట్టణంలోని 20వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కుమ్మరి శంకర్ గురువారం అధికారికంగా తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వార్డులో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన స్థానిక ప్రజలు ఆయనకు నీరాజనాలు పలుకుతూ ఘన స్వాగతం తెలిపారు. అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్న కుమ్మరి శంకర్ వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కట్టుబడి ఉంటానని భరోసా ఇస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. మంచి తనానికి మారు పేరుగా నిలిచే శంకర్ సౌమ్యుడిగా పార్టీలో తనకంటూఒకప్రత్యేకమైనగుర్తింపునుసంపాదించుకున్నారు. ప్రశ్నించేగొంతుకగాఆయనకు ప్రజల్లో విశేషమైన ఆదరణ,అభిమానం ఉంది. ముఖ్యంగా యువతరం మొత్తం ఆయన నాయకత్వం కోరుకోవడంతో 20వ వార్డు ఈ ఎన్నికల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. వార్డులో తాగునీరు,రహదారులు,పారిశుద్ధ్యం,విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తన ముఖ్య అజెండా అని ఆయన స్పష్టం చేస్తున్నారు. నామినేషన్ అనంతరం ప్రారంభమైన ప్రచారంలో ఆయనకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. గతంలో ఆయన చేసిన సేవలు,ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండే నాయకుడు కావడం,మంచి వ్యక్తిత్వం,ఆపదలో కొండంత అండగా నిలిచే నైజం వంటివి ఆయన గెలుపుకు కలిసి వస్తున్నాయి. వార్డులో అన్ని వర్గాల ప్రజలు ఆయనకు మద్దతు ప్రకటిస్తూ విజయంపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులను గమనిస్తే కుమ్మరి శంకర్‌కు విజయావకాశాలు అధికంగా కనిపిస్తున్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ప్రజల ఆశీస్సులతో 20వ వార్డు అభివృద్ధికి కొత్త దిశ చూపుతానన్న నమ్మకంతో ఆయన ఎన్నికల ప్రచారంలో ముందంజలో ఉన్నారు.

## జేఎన్‌టీయూ మంథనిలో ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**రామగిరి, జనవరి 29 (ప్రజాజ్యోతి) :** జేఎన్‌టీయూ మంథని కళాశాల ప్రాంగణంలో శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ మాట్లాడుతూ, రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని, ముఖ్యంగా అత్యవసర వైద్య అవసరాల కోసం రక్త నిల్వలు అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి ఆరోగ్యవంతుడు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ ఎం. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, రక్తదానం మహాదానమని, సమాజ హితానికి ప్రతి ఒక్కరూ ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. యువతలో సేవాభావాన్ని పెంపొందించడంలో ఇటువంటి శిబిరాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన ఇండియన్ రెడ్ క్రాస్




సిబ్బందిని కళాశాల యాజమాన్యం అభినందించింది. కార్యక్రమ నిర్వహణలో కళాశాల ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు కదాసి సదానందం, ఇందారం మహేంద్ర, గూడ శ్రీధర్, పట్టం కావ్య, ఇందారం అరుణ్, సుమతి, పి. తిరుపతి, పి.డి. కృష్ణారెడ్డి తో పాటు విద్యార్థి వాలంటీర్లు చురుకుగా పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరం విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో తోడ్పడిందని నిర్వాహకులు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్

**తిమ్మాపూర్ జనవరి 29 ( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన కొలిపాక రామయ్య ఇటీవలే అనారోగ్య కారణాలతో మృతిచెందగా గురువారం బాధిత కుటుంబాన్ని సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు అనంతరం వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బూడిద కిషోర్,కొలిపాక రాములు, బీనపల్లి బాలయ్య, నార్ల అశోక్, సుదగోని శ్రావణ్ కుమార్,కొలిపాక కిరణ్, కొలిపాక మధు, కొలిపాక రాములు,



కొలిపాక శ్రీనివాస్, కొలిపాక బాలయ్య,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన బోయినపల్లి ప్రవీణ్ రావు

**కరీంనగర్ టౌన్, జనవరి 29( ప్రజాజ్యోతి):** కరీంనగర్ నగరపాలక సంస్థ 50 వ డివిజన్ (జ్యోతి నగర్, చైతన్యపురి) బిజెపి అభ్యర్థిగా బోయినపల్లి ప్రవీణ్ రావు గురువారం రోజున నామినేషన్ దాఖలు చేశారు.. కరీంనగర్ 50 డివిజన్ ప్రజల ఆశీస్సులతో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి తరపున బరిలో నిలుస్తున్నట్లు బోయిన్పల్లి ప్రవీణ్ రావు ఈ సందర్భంగా చెప్పారు.



# వేములవాడ మున్సిపల్,14వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి, తూము. మధు నామినేషన్

**వేములవాడ, జనవరి, 29:(ప్రజాజ్యోతి):** వేములవాడపట్టణంలో,మున్సిపల్ఎన్నికలవేడిరోజురోజుకుపెరుగ ుతోంది. ఈసారిత్రిముఖపోరు,నేపథ్యంలోఅభ్యర్థులమధ్యతీవ్రపోటీ వాతావరణంనెలకొంది. ఇప్పటికేపలువురు అభ్యర్థులు నామినేషన్లుదాఖలుచేయగా,రెండోరోజుతాజాగాకాంగ్రెస్పార్టీతరప ున,అభ్యర్థి,తూము. మధు,నామినేషన్,దాఖలుచేశారు. వేములవాడ పట్టణంలోని 14వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ, అభ్యర్థిగా తూము. మధు,భారీ ర్యాలీతో నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలోపార్టీశ్రేణులు,మహిళలు పాల్గొనికార్యక్రమాన్ని,ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తూము. మధు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగాప్రజలముందుకువస్తున్నానని తెలిపారు. తెలంగాణరాష్ట్రప్ర భుత్వంచేపడుతున్న,అభివృద్ధికార్యక్రమాలు,అలాగేవేములవాడఎ



మ్మెల్యే,ఆది. శ్రీనివాస్,చేస్తున్నఅభివృద్ధినిప్రజలందరూ,గమనిస్తున్నా రని,పేర్కొన్నారు,ఈసారితననుభారీమెజారిటీతోగెలిపించాలనివార ్డప్రజలనుఆయనకోరారు.

# తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

## అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే





**కరీంనగర్ బ్యూరో, జనవరి 29 ( ప్రజాజ్యోతి):** రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.కలెక్టర్ కార్యాలయం నుండి గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.రానున్న వేసవిలో గ్రామాలలో తాగునీటి సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల్లో భాగంగా ఫిబ్రవరి 1నుండి 20 వరకు ప్రతి గ్రామం లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. తాగునీటి సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించార. గ్రామాలలో ఏదైనా తాగునీటి సమస్య ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1916 ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శ్రీనివాస్, వివిధ మండలాల నుండి ఆర్. డబ్ల్యూ. ఎస్ అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏ ఈ లు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

## భక్తిశ్రద్ధలతో అగ్ని ప్రతిష్ఠాపన, విష్ణు సహస్రనామ పారాయణం



**బీర్ పూర్, జనవరి 29 (ప్రజా జ్యోతి):** శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆలయంలో శాస్త్రోక్తంగా అగ్ని ప్రతిష్ఠాపన, బలి హరణం కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆలయ ఈవో సంకుటాల శ్రీనివాస్ తెలిపారు.అనంతరం భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు, అర్చక బృందం కలిసి సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. స్వామివారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ రెనవేషన్ కమిటీ చైర్మన్ చీర్నేని శ్రీనివాస్ తో పాటు కమిటీ సభ్యులు యశోద రమేష్, గుమ్మడి రమేష్, శ్రీమతి పూడూరి గంగమని, చల్లా లక్ష్మణ్, ద్యావనపెల్లి జగన్మోహన్, చెక్కపల్లి సత్యం, చల్ల లక్ష్మణ్ యాదవ్, ఎనగంటి సతీష్, శెట్పల్లి సత్యనారాయణ, చెన్న గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలను అర్చకులు వొద్దిపర్తి సంతోష్ కుమారచార్యులు, చిన్న సంతోషాచార్యులు, మధు కుమార్ మరియు యజ్ఞచార్యులు డింగిరి హేమంత్ నిర్వహించార . ఈ కార్యక్రమంలో దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ యు. రఘు మరియు ఇతర సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# గోపాలరావుపేట గ్రామంలో సర్వసభ్య సమావేశం



**రామడుగు, జనవరి 29 (ప్రజా జ్యోతి) :** రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో పాలకవర్గం గురువారం సర్పంచ్ ఎడవెల్లి వనజ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు అభివృద్ధి పనులకు తీర్మానాలు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. అలాగే గ్రామంలో పెండింగ్లో ఉన్న పనులను సైతం పూర్తి చేస్తామన్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడవల్లి వనజ నరేందర్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నరేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజారోహణం

**జగిత్యాల రూరల్, జనవరి 29, (ప్రజాజ్యోతి):** జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 42 వార్షిక బ్రహ్మోస్తవాలు లో భాగంగా ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా పూజదిక కార్యక్రమంలు నిర్వహించి ఓంకార చిహ్నం గల జెండాను ఉంచి ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు బొలిశెట్టి గంగారెడ్డి సర్పంచ్, బొలిశెట్టి రాధ, వంగరి మాధురి ఉపసర్పంచ్, మ్యాకల నరేష్,బోనగిరి దివ్య,చెప్యాల రాజకుమార్ ,మంగళ లక్ష్మీ, భక శెట్టి రామన్న, బక్కశెట్టి సౌమ్య,ఆకుల లత, నీరేటి వెంకటేష్,భూస నర్సారెడ్డి,చెప్యాల ప్రతుషా, బొలిశెట్టి రాజేష్, నీరేటి గంగారెడ్డి, ఆకుల కిరణ్ రెడ్డి , భూదాతలు ఆలయ గౌరవ అధ్యక్షుడు బోనగిరి వెంకటేశం , బోనగిరి అంజయ్య, బోనగిరి సురేందర్, బోనగిరి రాము, బోనగిరి శ్రీనివాస్, బోనగిరి నరేష్, బోనగిరి గోపి, బోనగిరి అంజమ్మ , బోడకుంట గంగన్న,అనూష, నార్ల రజని,బొలిశెట్టి మహేష్ రెడ్డి,పూదరి మహేష్,వంగల గంగారెడ్డి, బోనగిరి వాసు, ధూప దీప నైవేద్య అర్చక సమాఖ్య తెలంగాణ ప్రథమ అధ్యక్షులు,ఐక్య కార్యాచరణ సమితి(జే ఏ సి) కన్వీనర్ ఆలయ అర్చకులు పండితులు ప్రధాన పూజారిఏటూరిఆంజనేయాఛారి, పండితులు ఆచార్య గోవర్ధన యజిత్ ఆచార్యులు తదితరులు పాలుగొన్నారు.



# సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు

**ఎండపల్లి,జనవరి 29,(ప్రజా జ్యోతి):** ప్రసిద్ధ మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు వనదేవతలకు పసుపు, కుంకుమ సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. వన దేవతల ఆశీస్సులతో తెలంగాణ ప్రజలు సుభిక్షంగా,సంతోషంగా ఉండాలని కొప్పుల ఈశ్వర్ ఆకాంక్షించారు. ఈ దర్శనంలో మాజీ ఎమ్మెల్యేలు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, పుట్ట మధుకర్, కోరుకంటి చందర్; మాజీ జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్ ,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు,గంగుల అశోక్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి,పెంట రాజేష్, రాకేష్,ఏలేటి కృష్ణారెడ్డి కలిసి పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్ లో చేరిన మాజీ కార్పొరేటర్ జక్కని ఉమాపతి

**కరీంనగర్ టౌన్, జనవరి 29( ప్రజాజ్యోతి):** 57వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్ జక్కని ఉమాపతి అరుణ గురువారం రోజున కాంగ్రెస్ పార్టీని వదిలి మాజీమంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. వీరితోపాటు 11వ డివిజన్ కు చెందిన కట్ట లత–వేణు లు బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే గంగుల పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



# అట్టహాసంగా గోపు మల్లారెడ్డి నామినేషన్



**తిమ్మాపూర్ జనవరి 29 ( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల పరిధిలోని 8వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోపు మల్లారెడ్డి గురువారం అట్టహాసంగా నామినేషన్ వేశారు. డివిజన్ ప్రజలు పార్టీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించిన భారీ ర్యాలీ అలుగునూరు నుంచి ఎన్టీఆర్ విగ్రహం, కోతి రాంపూర్, కమాన్ చౌరస్తా మీదుగా నగరపాలక సంస్థ కార్యాలయం వరకు సాగింది. ర్యాలీ ప్రారంభ సందర్భంగా టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కార్పోరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం అన్నారు. 8వ డివిజన్ అభ్యర్థి గోపు మల్లారెడ్డిని గెలిపించుకోవడం ద్వారా ప్రజలు మార్పుకు నాంది పలుకాలని కోరారు. ఎమ్మెల్యేగా తాను ఈ గ్రామానికి ఎంతో చేశానని, ఇంకా చేయాల్సినవి కూడా ఉన్నాయని, ఆ పనులు పూర్తిచేసే పూచీ నాదేనన్నారు. కష్టకాలంలో వెన్నంటి ఉన్న అలుగునూరు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండే బాధ్యత తనదేనన్నారు. ఇక నుంచి ఆ బాధ్యతను మల్లన్నకు అప్పగించాలని ఆయన ప్రజలను కోరారు. ఎమ్మెల్యే సతీమణి, అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కవ్వంపల్లి అనురాధ మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో గోపు మల్లారెడ్డిని గెలిపించుకోవడం ద్వారా అలుగునూర్ ప్రజలు తమ ఐక్యతను చాటుకోవాలని కోరారు. మల్లారెడ్డి గురించి అలుగునూరు ప్రజలకు కొత్తగా తాను చెప్పాల్సింది ఏమీ లేదని, పట్టుదలతో పనులు సాధించుకోగలిగే సత్తా మల్లారెడ్డికి ఉందని పేర్కొన్నారు. మల్లారెడ్డిని గెలిపించుకుంటే గ్రామం మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళు తుందని డాక్టర్ అనూరాధ పేర్కొన్నారు. ఈ ర్యాలీలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, ఎనిమిదవ డివిజన్ పార్టీ అధ్యక్షుడు తమ్మనవేని రమేష్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, పార్టీ నాయకులు కంది లక్ష్మీనారాయణ గౌడ్, కంది అశోక్ రెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, చిందం కిష్టయ్య తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ విద్యార్థుల సంఖ్యను పెంపుకు కృషి చేయండి

## జిల్లా సంక్షేమ అధికారి రాజ్ కుమార్

**కోరుట్ల రూరల్ ప్రజా జ్యోతి జనవరి 29:** కోరుట్ల రూరల్: అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని మోహన్రావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన మెట్ పల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సమావేశానికి ముఖ్యఅతిథిగా



పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. ప్రాజెక్టు పరిధిలోని ప్రతి అంగన్వాడి కేంద్రంలో నిబంధన కనుగుణంగా సరుకులు పంపిణీ చేయాలని. ప్రతి విద్యార్థి యొక్క ఎదుగుదలను నమోదు చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు ప్రీ ప్రైమరీ లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని తెలిపారు. గర్భిణులకు బాలింతలకు విధిగా పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. కిషోర్ బాలికలకు కావలసిన సూచనలను చేస్తూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం అందరూ పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి నరేష్ తో పాటు మెట్ పల్లి ప్రాజెక్టు సిడిపిఓ కె. మణెమ్మ మరియు ప్రాజెక్టు పరిధిలోని సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సమాచార కమిషనర్ మొట్టికాయదారికి వచ్చిన జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారులు

**- తుంగూరు గ్రామ పంచాయతీ రికార్డుల తనిఖీకి హుటాహుటిన అనుమతి**

**-2014 నుండి 2023 వరకు కీలక రికార్డులు మాయం- భారీ అవినీతిపై అనుమానం**

**-ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్న సిటిజన్ రైట్స్ కౌన్సిల్**

**బీర్ పూర్, జనవరి 29 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర సమాచార కమిషనర్ కఠిన వైఖరితో జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారులు ఎట్టకేలకు దిగివచ్చారు. బీర్ పూర్ మండలం తుంగూరు గ్రామ పంచాయతీలో జరిగిన నిధుల వ్యయంపై సమాచారం ఇవ్వకుండా తాత్సారం చేసిన అధికారులకు కమిషనర్ నోటీసులు జారీ చేయడంతో, రికార్డుల తనిఖీకి మార్గం సుగమమైంది. అసలేం జరిగిందంటే తుంగూరు గ్రామ పంచాయతీకి 2014 నుండి 2023 వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన అభివృద్ధి నిధుల ఖర్చు వివరాలను తెలుసుకునేందుకు 'సిటిజన్ రైట్స్ కౌన్సిల్' (పౌర మరియు మానవ హక్కుల జాతీయ సంస్థ) గతంలో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకుంది. అయితే, అక్కడి పౌర సమాచార అధికారి ఉద్దేశపూర్వకంగా వివరాలు ఇవ్వకుండా దాటవేస్తూ వచ్చారు. దీనిపై సిటిజన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధులు రాష్ట్ర సమాచార కమిషనర్‌ను ఆశ్రయించడంతో, కమిషనర్ సీరియస్ అయ్యారు. జగిత్యాల జిల్లా డిపిఓ, ఎంపీడీవో మరియు పంచాయతీ పీఐఓలకు నోటీసులు జారీ చేయడంతో అధికారులు స్పందించి రికార్డుల తనిఖీకి అనుమతించారు. **తనిఖీల్లో విస్తుపోయే నిజాలు:** అధికారుల అనుమతితో గురువారం పంచాయతీ కార్యాలయంలో సిటిజన్ రైట్స్ కౌన్సిల్ బృందం రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో షాకింగ్ విషయాలు వెలుగుచూశాయి. 2014 నుండి 2023 మధ్య కాలానికి సంబంధించిన పలు కీలకమైన రికార్డులు మాయమైనట్లు బృందం గుర్తించింది. రికార్డులు మాయమైనా కనీసం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయకపోవడం లేదా ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంపై సిటిజన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీని వెనుక భారీ అవినీతి దాగి ఉందని వారు ఆరోపిస్తున్నారు. **తదుపరి చర్యలు:** మాయమైన రికార్డులు మరియు జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు సిటిజన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధులు తెలిపారు.

ఈ రికార్డుల తనిఖీ కార్యక్రమంలో సిటిజన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు గుడ్ల శివకుమార్, నేవూరి రత్నాకర్, భూక్యా చరణ్కాంత్, భూక్యా చంద్రకాంత్, తుమ్మ గోపి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యా బలోపేతానికి సముదాయక సమావేశాలు

## మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ

**ఎండపల్లి, జనవరి 29 ( ప్రజా జ్యోతి):** పాఠశాల విద్యా బలోపేతానికి పాఠశాల సముదాయక సమావేశాలు,ఉపయోగ పడతాయని మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ,అన్నారు,ఎండపల్లి మండల కేంద్రంలో పనిచేస్తున్న ప్రాథమిక ,ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎండపల్లి నందు బుధ, గురువారాలలో రెండు రోజుల పాటు పాఠశాల సముదాయక సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాలలో ఫిబ్రవరి 26 న నిర్వహించబోయే ఎఫ్ ఎల్ ఎస్ 2026 (పునాది అభ్యసన సర్వే) కు సంబంధించి విద్యార్థులను సన్నద్ధం చేయుటకు ,సర్వేలో వారు ఉత్తమ ఫలితాలు కనబరచడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సముద్రాల హరికృష్ణ మాట్లాడుతూ ఎఫ్




ఎల్ ఎస్ 2026 సర్వేనందు ఎండపల్లి మండలాన్ని జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు ప్రయత్నించాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

# ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారినీ డాక్టర్ సుజాత

## పలు రికార్డులు పరిశీలించి,సిబ్బందికి తగు సూచనలు,చేసిన డిఎంహెచ్ఓ



**ఎండపల్లి,జనవరి 29, (ప్రజా జ్యోతి):** మండలంలోని రాజారాంపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని గురువారం రోజున జగిత్యాల జిల్లా వైద్యాధికారిని డాక్టర్ సుజాత తనిఖీ చేయడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులు పరిశీలించడతో పాటు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో హైపర్ టెన్షన్, దయాబెటిక్, లెప్రసీ,టీబీ,ఎన్ సిడి వివరాలు,అలాగే కుక్క కాటు కోతికాటు వ్యాక్సిన్ ,మందుల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే రాజారాంపల్లి సమ్మక్క సారక్క జాతరలో ఏర్పాటుచేసిన ఆరోగ్య శిబిరాన్ని సందర్శించడం జరిగింది. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు, ఈ కార్యక్రమంలో,మండల వైద్యాధికారి డాక్టర్ పి.లవ కుమార్,డిపిఓ రవీందర్ ,డిపిహెచ్ఎన్ జ్యోతి,సూపర్వైజర్ మనోరమ,పి లావణ్య ఏఎన్ఎం,ఎస్. శ్రీనివాస్ ఎంపిహెచ్ఎ (ఎం)ఆశావర్కర్లు జమున,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# "వనం" నుండి "జనం"లోకి "సమ్మక్క సారలమ్మ" వనదేవతలు

**- గద్దెలకు చేరిన "సమ్మక్క సారలమ్మ" వన దేవతలు - గుండి గ్రామంలో ఘనంగా సమ్మక్క తల్లి ఆగమనం**

**- నిలువెత్తు "బంగారం"తోమొక్కులు - పూనకాలతో శివసత్తులు**

**- మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు**

**రామడుగు, జనవరి 29 (ప్రజా జ్యోతి):** ఈనెల 28న రాష్ట్రవ్యాప్తంగా సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభమైంది. కాగా బుధవారం రామడుగు మండలంలోని గుండి గోపాలరావుపేట తిరుమలాపూర్ షానగర్ రామడుగు గ్రామాలలో సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభమయ్యాయి. బుధవారం సారలమ్మ దేవతను గురువారం సమ్మక్క వన దేవతలను సమ్మక్క సారలమ్మ గద్దెలకు కోయ పూజారులచే డప్పు చప్పుళ్ల మధ్యన అంగరంగ వైభవంగా తీసుకువచ్చారు.. బుధ గురువారాలలో మొక్కులు చెల్లించేందుకు భక్తులు పరిసర గ్రామాల ప్రజలు కార్లు ద్విచక్ర వాహనాలు ఆటోలు తదితర వాహనాలలో కుటుంబ సమేతంగా వచ్చి సమ్మక్క సారలమ్మ దేవతల గద్దెలను దర్శించుకుని నిలువెత్తు బంగారం పిల్లాపాపలతో మొక్కులు చెల్లించుకుంటున్నారు. శివసత్తులు పూనకాలతో తూగుతూ సమ్మక్క సారలమ్మ పేరుతో గద్దెల చుట్టూ తిరిగి తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో జాతర జరిగే స్థలంలో భక్తుల కోసం మౌలిక వసతులను పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. త్రాగేందుకు మంచినీరు మరుగుదొడ్లుతో పాటు పలు సౌకర్యాలను సకల ఏర్పాట్లు చేశారు. రామడుగు మండలం గుండి, గోపాల్ రావు పేట తిరుమలపూర్,రామడుగు వెలిచాల, గ్రామాలలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరకు పరిసర గ్రామాల ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి జంపన్న వాగులో



స్నానాలు చేసి మొక్కులు చెల్లించారు. బుధవారం సారలమ్మ దేవత గురువారం సమ్మక్క వన దేవతలను వనం నుండి జనంలోకి మేడారం కోయ పూజారులచే ఘనంగాపూజలు నిర్వహించి గద్దెలకు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు గుమ్మడి మల్లేశం ఎడవెల్లి వనజ నరేందర్ రెడ్డి మోడీ రవీందర్ గునుకొండ శైలజ అశోక్ కుమార్ వీర్ల నర్సింగరావు ఎండి మోయిజ్ ఆలయ కమిటీ నిర్వాహకులు గౌడ సంఘాల అధ్యక్షులు మేడి శ్రీనివాస్ గౌడ్ ఏగోలపు కొమురయ్య గౌడ్ గోనెపల్లి రాజయ్య గౌడ్ ఆలయ కమిటీ నిర్వాహకులు కమిటీ సభ్యులు గ్రామస్తులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గద్దెలకు చేరిన "సమ్మక్క సారలమ్మ" వన దేవతలు

**నిలువెత్తు బంగారంతో మొక్కులు**

**ధర్మారం,జనవరి 29 (ప్రజా జ్యోతి న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా సమ్మక్క సారలమ్మ జాతర వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభమైంది. ధర్మారం మండలంలోని ధర్మారం నంది మేడారం,దొంగతుర్తి నర్సింగాపూర్ గ్రామాలలో సమ్మక్క సారలమ్మ జాతర సంబరాలు మొదలయ్యాయి. బుధవారం సారలమ్మ దేవతను గురువారం సమ్మక్క వన దేవతలను సమ్మక్క సారలమ్మ గద్దెలకు కోయ పూజారులచే డప్పు చప్పుళ్లతో అంగరంగ వైభవంగా గద్దెలపై మెరిశారు.మొక్కులు చెల్లించేందుకు భక్తులు పరిసర గ్రామాల ప్రజలు కార్లు, ద్విచక్ర వాహనాలు,ఆటోలు తదితర వాహనాలలో కుటుంబ సమేతంగా వచ్చి సమ్మక్క సారలమ్మ దేవతల గద్దెలను దర్శించుకుని నిలువెత్తు బంగారం సమర్పించి,పిల్లాపాపలతో కలిసి మొక్కులు చెల్లించుకున్నారు. శివసత్తులు పూనకాలతో ఉగుతూ సమ్మక్క సారలమ్మ పేరుతో గద్దెల చుట్టూ తిరిగి తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో జాతర జరిగే స్థలంలో భక్తుల కోసం మౌలిక వసతులనుఏర్పాటుచేశారు.మంచినీటిసదుపాయం,మరుగుదొడ్లు



తో పాటు పలు సౌకర్యాలను ఏర్పాట్లు చేశారు.ధర్మారం ఎస్ఐ ఎం.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.జాతర కార్యక్రమాలలో వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు,వార్డు సభ్యులు,భక్తులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అడ్డుకున్న పోలీసులు

**రోడ్డుపైనే కుటుంబంతో కలిసి బైఠాయింపు - తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే**

**వీణవంక, జనవరి 29,( ప్రజాజ్యోతి):** వీణవంక లో సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి జాతరకు వెళ్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కుటుంబాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఎలాంటి స్పష్టమైన కారణం చెప్పకుండా జాతరకు వెళ్లనివ్వకపోవడంపై





ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తనను ఎందుకు అనుమతించడం లేదని పోలీసులను ప్రశ్నించినప్పటికీ, వారు ససేమిరా వెళ్లనివ్వకపోవడంతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి రోడ్డుపైనే బైఠాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాష్ట్రంలో ఒక ప్రజాప్రతినిధికే ఇలాంటి పరిస్థితి ఎదురైతే, సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి?" అని ప్రశ్నించారు.జాతరకు వెళ్లే తనను అడ్డుకోవాల్సిన అవసరం ఏముందని పోలీసులను నిలదీశారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షపూరిత చర్యేనని ఆరోపిస్తూ ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు.

# తహసిల్దార్ జగదీశ్వర్ రావు ను కలిసిన

**మావోయిస్టు నేత కంకణాల రాజిరెడ్డి దంపతులు**



**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 29 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కిస్టంపేట్ గ్రామానికి చెందిన. మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్. ఆయన భార్య వడ్లూరి ఈశ్వరి.ఇటీవల అనారోగ్యంతో డిజిపి ముందు లొంగిపోయా రూ. గురువారం రోజు న తహసిల్దార్ పుల్లూరు కొల్లూరు జగదీశ్వర్ రావు కలిశారు తహసిల్దార్ వారి ఆరోగ్య క్షేమాలని అడిగి తెలుసుకున్నారు .ఆధార్ కార్డు కావాలని. వచ్చినట్లు తహసిల్దార్ తెలిపారు .ఈ కార్యక్రమంలో డి టీ శంకర్ రెవెన్యూ సిబ్బంది. తదితరులు ఉన్నారు.

# బాలికపై లైంగిక దాడి - పోక్సో కేసు నమోదు

**బుగ్గారం, జనవరి 29 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని మద్దునూర్ గ్రామంలో 7 సంవత్సరాల బాలికపై లైంగిక దాడి జరిగిన ఘటన స్థానికంగా ఆందోళన కలిగించింది. గ్రామానికి చెందిన 59 ఏళ్ల వ్యక్తి, అదే గ్రామానికి చెందిన 7 ఏళ్ల బాలికపై దాడి చేసినట్లు ఆరోపణలు వెలువడ్డాయి.బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుగ్గారం పోలీస్ స్టేషన్‌లో నిందితుడిపై పోక్సో (రూజూరా) చట్టం కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బాధిత బాలికకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు సమాచారం.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బుగ్గారం సబ్ ఇన్‌స్పెక్టర్ జి. సతీష్ తెలిపారు. కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడించనున్నట్లు పేర్కొన్నారు.

# రేకుర్తి సమ్మక్క సారలమ్మ జాతరకు సమగ్ర ఏర్పాట్లు

**కరీంనగర్ బ్యూరో, జనవరి 29( ప్రజాజ్యోతి):** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని రేకుర్తి సమ్మక్క సారలమ్మ వన దేవతల జాతరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. గురువారం జాతర ప్రాంగణాన్ని సందర్శించి నగరపాలక సంస్థ ద్వారా చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూ లైన్లు, లైటింగ్, త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, చలువ పందిళ్లు, వసతి, పార్కింగ్, సీసీ కెమెరాలు, బందోబస్తు, పారిశుధ్య పనులు పూర్తిచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ లచ్చిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



**చొప్పదండి, జనవరి 29 (ప్రజా జ్యోతి):**
చొప్పదండి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం పరిశీలించారు. హెల్ప్ డెస్క్ సిబ్బంది అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయాలని, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు స్పష్టంగా వివరించాలని తెలిపారు. చొప్పదండి వార్డు స్థానాలకు అప్పటివరకు దాఖలైన నామినేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు నామినేషన్ పత్రాలను పరిశీలించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కాగా గురువారం మొత్తం 25 నామినేషన్లు దాఖలు అయినట్లు కమిషనర్ మనోహర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమంలో మేనేజర్ ప్రశాంత్ కుమార్, రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మండల స్థాయి సీఎం కప్ క్రీడాకారుల ఎంపిక




**ఎండపల్లి,జనవరి 29,ప్రజా జ్యోతి :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలకు మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక కోసం అర్హులైన యువత నుంచి మండల అభివృద్ధి అధికారి దరఖాస్తులు ఆహ్వానించిన విషయం విధితమే ఈ ఎంపిక ప్రక్రియను,ఈ నెల 30న శుక్రవారం రోజున మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో,అథ్లెటిక్స్ తదితర క్రీడా విభాగాల్లో క్రీడాకారుల ఎంపిక జరగనుందని తెలిపారు.మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి ఆసక్తి,అర్హత కలిగిన యువత ఈ క్రీడల ఎంపిక పోటీల్లో పాల్గొనేందుకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ రసీదు తోపాటు ఆధార్ కార్డు వెంట తీసుకొని వచ్చి నమోదు చేసుకొని,తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించాలని ఎంపీడీవో కోరారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. గ్రామీణ యువతకు క్రీడల ద్వారా మంచి ఆరోగ్యం,ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంది,

## జమ్మికుంట శివారులో గుర్తుతెలియని యువకుని మృతదేహం



**జమ్మికుంట, జనవరి29( ప్రజాజ్యోతి):**
జమ్మికుంట శివారులోని కాకతీయ పాఠశాల వెనుక చెరువు మత్తడి వాగులో గుర్తుతెలియని యువకుని మృతదేహం లభ్యమైంది. గురువారం మధ్యాహ్నం ఎండి సల్మాన్ మేకలను మేపుతుండగా వాగులో బోర్లబొక్కల పడి ఉన్న మృతదేహాన్ని గుర్తించి మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ పర్ల మహేష్‌కు సమాచారం ఇవ్వగా మహేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా, మృతుడు సుమారు 35--40 ఏళ్ల వయస్సు కలిగి, ఆరు రోజుల క్రితమే మృతి చెందినట్లు, శవం కుళ్లిన స్థితిలో ఉన్నట్లు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## వారసంత మార్పు-మెయిన్ రోడ్డుకు ఊరట

### - సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి నిర్ణయంతో ప్రజల హర్షం



**కొడిమ్యాల,జనవరి 29,(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలో ప్రతి గురువారం నిర్వహించే వారసంత కారణంగా మెయిన్ రోడ్డుపై తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతూ,రద్దీ వేళల్లో ప్రధాన రహదారిపై వాహనాలు నిలిచిపోవడంతో విద్యార్థులు,ఉద్యోగులు,అత్యవసర సేవల వాహనాలకు తీవ్ర ఇబ్బందులు కలుగగా,ఈ సమస్య ప్రజలకు తలనొప్పిగా మారింది.ఈ నేపథ్యంలో ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను గమనించిన కొడిమ్యాల గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి చొరవతో కీలక నిర్ణయం తీసుకున్నారు.ఇప్పటివరకు మెయిన్ రోడ్డుపై నిర్వహిస్తున్న వారసంతను అక్కడి నుంచి తొలగించి,గాంధీ బొమ్మ నుంచి హైస్కూల్--పోలీస్ స్టేషన్ వరకు విస్తరించిన ప్రాంతంలో వార సంత నిర్వహించేలా చర్యలు చేపట్టారు.దీంతో మెయిన్ రోడ్డులో ట్రాఫిక్ సమస్య గణనీయంగా తగ్గడంతో,వాహనాల రాకపోకలు సాఫీగా సాగాయి.సర్పంచ్ నిర్ణయాన్ని ప్రజలతో పాటు అన్ని రాజకీయ పార్టీల నాయకులు స్వాగతించారు.కొత్త ప్రాంతంలో వారసంత నిర్వహణతో వ్యాపారులకు, కొనుగోలుదారులకు సౌకర్యం పెరిగిందని స్థానికులు తెలిపారు. ట్రాఫిక్ సమస్యకు చెక్ పడడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.




## బీమా పథకాలతో ప్రతీ కుటుంబానికి ధీమా

### - కెడిసిసి బ్యాంక్ మేనేజర్ దుమ్మని లక్ష్మణ్



**మేడిపల్లి జనవరి 29 (ప్రజా జ్యోతి):**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భీమా పథకాలతో ప్రతీ కుటుంబానికి ధీమా లభిస్తుందని కెడిసిసి బ్యాంక్ మేడిపల్లి మేనేజర్ దుమ్మని లక్ష్మణ్ అన్నారు. భీమరం మండలం పసునూర్ గ్రామానికి చెందిన మాలోవత్ సత్యనాయక్ కరెంట్ షాక్ తో మరణించగా , అతని పేరిట ప్రధానమంత్రి జీవన జ్యోతి పథకం క్రింద మంజూరైన రూ.2 లక్షల విలువ గల చెక్కును అతని భార్య మాలోవత్ భూమిక కు మేనేజర్ దుమ్మని లక్ష్మణ్ అందజేశారు. సహకార బ్యాంకు యందు సేవింగ్ ఖాతా కలిగిన ప్రతీ ఒక్కరు ప్రధానమంత్రీ భీమా యోజన, జీవనజ్యోతి పథకాలకు ఇన్స్యూరెన్స్ తీసుకుంటే ఆ కుటుంబాలకు కష్టకాలంలో ఇన్స్యూరెన్స్ వల్ల ధీమా కలుగుతుందని అన్నారు. మా బ్యాంక్ యందు సేవింగ్ ఖాతా కలిగిన ప్రతీ ఒక్కరు తమ ఖాతాలో తగు బ్యాలన్స్ నిర్వహణ చేసుకోవాలని సూచించారు. కావున ప్రతీ ఒక్కరు ప్రధాన మంత్రి బీమా యోజన పథకానికి రూ.436, జీవనజ్యోతి పథకానికి రూ.20 చెల్లిస్తే ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.4 లక్షలు, సహజ మరణం చెందితే రూ.2 లక్షలు లభిస్తాయని తెలిపారు.అదె విదంగా బ్యాంక్ నందు పిక్సుడ్ డిపాజిట్ ల పైన అత్యధిక వడ్డి కలదని సౌభాగ్య పిక్సుడ్ డిపాజిట్ పథకము 333 రోజులకు సాధారణ వడ్డి 8.00% సీనియర్ సిటిజన్ మరియు మహిళలకి 8.5% వడ్డి మిగతా బ్యాంక్ల ల కన్నాఅత్యధిక వడ్డిపొందే అవకాశం కలదని ఇట్టి అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు, ఇట్టి కార్యక్రమం లో అసిస్టెంట్ మేనేజర్ రజిత గారు, డి.ఇ అంజయ్య గారు, సెక్రటరీ గోపి మరియూ సిబ్బంది పాల్గొన్నారు.

# సమ్మక్క, సారలమ్మ జాతరలో ఎమ్మెల్యే విజయరమణారావు ప్రత్యేక పూజలు



**సుల్తానాబాద్ జనవరి 29 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ కొదురుపాక గ్రామాలలో నిర్వహించే ప్రసిద్ధ సమ్మక్క సారలమ్మ జాతరను గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరకు హాజరైన భక్తులతో కలిసి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం అమ్మవార్లను ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినపల ప్రకాష్ రావు, శ్రీగిరి శ్రీనివాస్, పన్నాల రాములు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నామని రాజిరెడ్డి, ఏరుకొండ రమేష్, జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ పోల్సాని తిరుపతిరావు, మాజీ ఎంపీటీసీ మండల రమేష్, గ్రామ సర్పంచ్ గుడుగుల సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండలరావు, మాధవరావు, భానుచందర్ రావు, ఎలిగేటి సది శంకర్, నాగేష్ సది, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నో డ్యూ ఇవ్వం...

- **నో డ్యూ పత్రాల కోసం అభ్యర్థుల తిప్పలు**
- **డబ్బులు తీసుకొని ఇస్తామని ఉదయం అంటే**
- **సమయం అయిపోయింది ఇప్పుడు ఇవ్వం అని సాయంత్రం**
- **అభ్యర్థులను ఇబ్బంది పెడుతున్న మున్సిపల్ సిబ్బంది**





హుజూరాబాద్ నగర పంచాయితీ

M.F. No. 52 (Carbon)

0230765601

MISCELLANEOUS RECEIPT

మొదటి ప్రతి

తేది 29/1/2026

H.NO: 2-177/7 నుండి

రూ. 500/- అక్షరాల Five hundred

మాత్రమే

**హుజూరాబాద్, జనవరి 29, ప్రజాజ్యోతి :** నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులను మున్సిపల్ సిబ్బంది అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తూనే వస్తుంది. ఉదయం రూ 500 ఇస్తేనే నో డ్యూ ఇస్తామని ఇబ్బంది పెట్టారు... సాయంత్రం నాలుగు గంటలకే సమయం అయిపోయింది మీకు నో డ్యూ ఇవ్వడం కుదరదని మున్సిపల్ సిబ్బంది అభ్యర్థులపై విరుచుకుపడ్డారు. నామినేషన్ల గడువు కేవలం మూడు రోజులు మాత్రమే ఉండడంతో అభ్యర్థులు సకాలంలో తమ నామినేషన్ దాఖలు చేయాలనే ఉద్దేశంతో నామినేషన్ కు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను సేకరించే పనిలో బిజీగా ఉన్నారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులకు సహకరించాల్సిన మున్సిపల్ సిబ్బంది అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ అభ్యర్థులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నామినేషన్ పత్రాలలో తమ పూర్తి వివరాలను నమోదు చేసే క్రమంలో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ మున్సిపల్ కార్యాలయంలో ఇచ్చే ధ్రువీకరణ పత్రాలను ఇవ్వడంలో అభ్యర్థులను ఇబ్బందులు గురిచేస్తున్నారు.

### 500 ఇస్తేనే... నో డ్యూ

హుజూరాబాద్ మున్సిపల్ సిబ్బంది ఆగడాలకు అంతు లేకుండా పోతుంది. ఎలాంటి జీవోలు, అధికారుల ఆదేశాలు లేకుండానే నో డ్యూ సర్టిఫికెట్ ఇవ్వాలంటే తప్పనిసరిగా 500 ఇవ్వాలనే నిబంధనను పెట్టి అభ్యర్థులను ఇబ్బందుల గురిచేశారు. ఈనెల 28 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ మొదటిరోజు నో డ్యూ పత్రాల కోసం ఎలాంటి డబ్బులు తీసుకోలేదు. కానీ రెండవ రోజు శుక్రవారం నో డ్యూ పత్రాల కోసం రూ 500 వసూలు చేస్తూ రసీదులు సైతం ఇస్తున్నారు. అభ్యర్థులు, పూచీకత్తుదారులు తమ ఇంటి, నీటి పన్నులు పూర్తిగా చెల్లించినప్పటికీ నో డ్యూ పత్రాల కోసం డబ్బులు ఎందుకు చెల్లించాలని అభ్యర్థులు అధికారులను ప్రశ్నించగా దాటవేసే ప్రయత్నం చేశారు. చివరికి అభ్యర్థులు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయగా దిగివచ్చిన మున్సిపల్ సిబ్బంది అప్పటివరకు వసూలు చేసిన డబ్బులను కొంతమంది అభ్యర్థులకు తిరిగి ఇచ్చారు. మిగతా అభ్యర్థులకు ఉచితంగానే నో డ్యూ సర్టిఫికెట్లను అందజేశారు.

### నో డ్యూ పత్రాలు ఇవ్వం... ఏం చేసుకుంటావో చేసుకో...

నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థుల పట్ల మున్సిపల్ సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారు. సమయం ఉండగానే తమకు నో డ్యూ పత్రాలను ఇవ్వాలని కోరిన అభ్యర్థులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నీకు నో డ్యూ పత్రాలు ఇవ్వను ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని అభ్యర్థులపై దురుసుగా మున్సిపల్ సిబ్బంది ప్రవర్తిస్తున్నారు. సమయం దాటిపోయింది ఇక నో డ్యూ పత్రాలు ఇవ్వం అంటూ నాలుగు గంటల 45 నిమిషాలకు అభ్యర్థులతో మున్సిపల్ సిబ్బంది వాగ్వాదానికి దిగారు.



### మున్సిపల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి



**కొత్తూరి రమేష్, న్యాయవాది**

హుజూరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న సిబ్బందిపై అధికారులు చర్యలు తీసుకోవాలి. కేవలం మూడు రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. అభ్యర్థులను ఇబ్బందులకు గురి చేయకుండా వారికి ధ్రువీకరణ పత్రాలను అందించే విషయంలో ఇబ్బందులకు గురి చేయవద్దు.

# రెండవ రోజు 37 నామినేషన్లు

## సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ ఉత్సాహం



**సుల్తానాబాద్ జనవరి 29 ( ప్రజా జ్యోతి ) :** సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల స్వీకరణ రెండవ రోజు కొనసాగింది. మున్సిపల్ పరిధిలోని మొత్తం 15 వార్డులను కలుపుకొని రెండవ రోజు 37 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల పరిశీలకులు తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో నామినేషన్ కేంద్రం సందడిగా మారింది. ఈ సందర్భంగా ఎన్నికల అబ్జర్వర్లు పద్మజ రాణి, సుజాత నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య, హెచ్ఎం రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులు స్పష్టం చేశారు

# నీరుకుల్లా సమ్మక్క-సారలమ్మ జాతరలో జిల్లా న్యాయాధికారుల ప్రత్యేక పూజలు



**సుల్తానాబాద్ జనవరి 29 ( ప్రజా జ్యోతి ):** నీరుకుల్లా గ్రామంలో సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్న ప్రసిద్ధ సమ్మక్క--సారలమ్మ జాతరను జిల్లా స్థాయి న్యాయాధికారులు దర్శించి వన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కుంచాల సునీత నేతృత్వంలో న్యాయాధికారుల బృందం అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పోక్సో కోర్టు జడ్జి కె. స్వప్నారాణి, పెద్దపల్లి జూనియర్ సివిల్ జడ్జి ఎన్. మంజుల జాతరలో పాల్గొని సమ్మక్క--సారలమ్మలకు శ్రద్ధాభక్తులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాలు, జాతర నిర్వహణ ఏర్పాట్లను న్యాయాధికారులు పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని సూచించిన న్యాయాధికారులు, భక్తుల సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. జాతర నిర్వహణ తీరును ప్రశంసిస్తూ, వన దేవతల దర్శనంతో ఆధ్యాత్మిక ప్రశాంతత కలిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ర్యాకం ఝాన్సీ, మామిడిపెల్లి శరత్‌కుమార్, సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ చంద్రకుమార్, గ్రామ సర్పంచ్ సతీష్, జాతర కమిటీ చైర్మన్ పొన్నం చంద్రయ్య గౌడ్, స్థానిక అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. జాతర సందర్భంగా నీరుకుల్లా గ్రామం భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.